19న ఎస్‌ఐ ప్రిలిమినరీ రాత పరీక్ష

ఏలూరు: ఈనెల 19వ తేదీన జరిగే ఎస్‌ఐ ప్రిలిమినరీ రాత పరీక్షకు ఏలూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లో 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష నిర్వహణకు తీసుకున్న చర్యలను జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ శర్మ గురువారం వివరించారు. అభ్యర్థులకు అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. బస్టాండు, రైల్వే స్టేషన్‌లలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలకు మార్గాన్ని తెలియజేసే రేఖాచిత్రాన్ని హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థుల అవగాహన కోసం ఏర్పాటు చేశామని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద డిఎస్‌పి స్థాయి నుండి ఎస్‌ఐ స్థాయి అధికారుల వరకూ పర్యవేక్షణ చేస్తారని, పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉన్న జిరాక్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు నిర్వహించే వ్యాపార సంస్థలన్నీ మూసివేయాలన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని, హాల్‌టికెట్‌లో పొందుపరిచిన విధంగా ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, ఇతర పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచీలు, సెల్‌ఫోన్లు అనుమతించబోమని ఎస్‌పి తెలిపారు.

ఎంఎల్‌సి నామినేషన్లు షురూ

నోటిఫికేషన్ విడుదల చేసిన రిటర్నింగ్ అధికారి

23వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ

24న పరిశీలన, 27 వరకూ విత్‌డ్రా పర్వం

మొత్తం 1,105 మంది ఓటర్లు

ఉమ్మడి జిల్లాలో ఐదు పోలింగ్ కేంద్రాలు

ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థులు

టిడిపి, జనసేన అండ ఉండనున్నట్లు ప్రచారం

ఖరారు కాని అధికార పార్టీ అభ్యర్థుల పేర్లు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. గురువారం ఎంఎల్‌సి ఎన్నికల నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. 24న నామినేషన్ల పరిశీలన, 27 వరకూ విత్‌డ్రాల ప్రక్రియ సాగనుంది. అభ్యర్థుల నామినేషన్ల పత్రాలను ఎన్నికల అధికారి జెసి, ఆయన లేనిపక్షంలో డిఆర్‌ఒ స్వీకరించనున్నారు. ఏలూరు కలెక్టరేట్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ నామినేషన్ల స్వీకరణ జరగనుంది. శివరాత్రి, ఆదివారం సెలవు దినాలు కావడంతో నామినేషన్ల స్వీకరణ ఉండదు. ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇప్పటికే నోడల్ అధికారుల నియామక ప్రక్రియ పూర్తయింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొత్తం 1,105 మంది ఓటర్లు ఉన్నారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, నరసాపురం, భీమవరం మండలాల్లోని ఎంపిడిఒ కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఏలూరులో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 249 మంది ఓటర్లు, జంగారెడ్డిగూడెం కేంద్రంలో 184 మంది, కొవ్వూరులో 242 మంది, నరసాపురంలో 229 మంది, భీమవరం పోలింగ్ కేంద్రంలో 201 మంది ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ సాగించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నారు. నామినేషన్ల విత్‌డ్రా ప్రక్రియ 27వ తేదీన ముగియనుంది. ఆ రోజు సాయంత్రం ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులు ఎవరో స్పష్టత రానుంది.

ఏకగ్రీవమా.. ఎన్నికలేనా..?

జిల్లాలో స్థానిక సంస్థలకు సంబంధించిన రెండు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో అత్యధికులు అధికార పార్టీ వైసిపికి చెందిన వారే. దీంతో రెండు స్థానాలూ వైసిపికి సొంతమయ్యే అవకాశం ఉంది. అయితే ఎన్నికల ప్రక్రియ ఏకగ్రీవంగా ముగుస్తుందా.. ఎన్నికలు జరుగుతాయా అనే చర్చ సర్వత్రా నడుస్తోంది. రెండు ఎంఎల్‌సి స్థానాలకు సంబంధించి అభ్యర్థులపై అధికార వైసిపి ఇంకా పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వలేదు. అయితే టిడిపి నుంచి పార్టీలో చేరిన బిసి అభ్యర్థి జయమంగళ వెంకటరమణకు ఒక స్థానం ఖరారైనట్లు వైసిపి నేతలు చెబుతున్నారు. రెండో అభ్యర్థికి సంబంధించి పాలకొల్లుకు చెందిన గుణ్ణం నాగబాబు పేరు ప్రముఖంగా విన్పిస్తున్నప్పటికీ అధికారిక ప్రకటన వెలువడితే తప్ప స్పష్టత వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అదే తరుణంలో టిడిపి నుంచి అభ్యర్థులు ఎవరైనా పోటీలో ఉంటారా అనే చర్చ సైతం నడుస్తోంది. టిడిపి అధినాయకత్వం నుంచి మాత్రం ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీపై ఎటువంటి ఆదేశాలూ రాలేదని తెలుస్తోంది. ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీకి 14 మంది వరకూ స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. స్వతంత్ర అభ్యర్థుల్లో బలమైన వ్యక్తికి పరోక్షంగా టిడిపి, జనసేన మద్దతు తెలిపే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. అదే జరిగితే ఎంఎల్‌సి ఎన్నికలు ఉత్కంఠ రేపనున్నాయి. అధికార పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో సులువుగా గెలిచే అవకాశం ఉన్నప్పటికీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వేరేవైపు మొగ్గు చూపకుండా చూసుకోవడం సవాలుగా మారే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గెలిచే బలం ఉన్నప్పటికీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మేకా శేషుబాబు ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిచిన పరిస్థితి ఉంది. దీంతో ఎన్నికలు జరిగితే మాత్రం అధికార పార్టీకి టెన్షన్ తప్పదన్నట్లు చర్చ నడుస్తోంది.

నోటిఫికేషన్ విడుదల అనంతరం అధికారులతో మాట్లాడుతున్న జెసి

తాడేపల్లిగూడెం ఇక రెవెన్యూ డివిజన్ కేంద్రం

ఆరు మండలాలతో కొత్త డివిజన్

పశ్చిమలోకి గణపవరం మండలం

విడుదలైన గెజిట్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తాడేపల్లిగూడెం కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం గురువారం గెజిట్ విడుదల చేసింది. గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలో కలుపుతూ మరో గెజిట్ విడుదల చేసింది. ఆరు మండలాలతో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు జరిగింది. నూతనంగా ఏర్పాటైన తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్‌లో ప్రస్తుతం భీమవరం డివిజన్‌లో ఉన్న తాడేపల్లిగూడెం, పెంటపాడు, అత్తిలి మండలాలను, నరసాపురం డివిజన్ పరిధిలో ఉన్న తణుకు, ఇరగవరం మండలాలను, ఏలూరు జిల్లా నుంచి పశ్చిమగోదావరి జిల్లాలో కలిపిన గణపవరం మండలం మొత్తం ఆరు మండలాలను కలిపి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. ఇటీవల తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుకు, గణపవరం మండలాన్ని పశ్చిమలో కలుపుతూ రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయానికి అనుగుణంగా గురువారం గెజిట్ విడుదలైంది. ఇప్పటి వరకూ రెండు డివిజన్లతో ఉన్న పశ్చిమగోదావరి జిల్లాలో ఇక నుంచి భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం డివిజన్లతో సాగనుంది. కొత్తగా ఏర్పాటైన తాడేపల్లిగూడెం డివిజన్‌కు ఆర్‌డిఒను నియమించాల్సి ఉంది. అలాగే తాడేపల్లిగూడెం పోలీస్ సబ్ డివిజన్‌కు డిఎస్‌పి నియామకం కావాల్సి ఉంటుంది. తాడేపల్లిగూడెంకి మంత్రి పదవి వరించడం ఆ ప్రాంతానికి కొంత మేలు జరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. టిడిపి పాలనలో తాడేపల్లిగూడెం నుంచి బిజెపి ఎంఎల్‌ఎ పైడికొండల మాణిక్యాలరావు పొత్తులో భాగంగా మంత్రి అయ్యారు. దీంతో జాతీయ విద్యాసంస్థ నిట్‌ను తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసేందుకు ఆయన తీవ్ర ప్రయత్నం చేసి విజయం సాధించారు. ఇప్పుడు మంత్రిగా ఉన్న కొట్టు సత్యనారాయణ తాడేపల్లిగూడెంలో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో విజయం సాధించిన పరిస్థితి ఉంది.

'జలకళ' ఖర్చును ప్రభుత్వమే భరించాలి

ప్రజాశక్తి - భీమడోలు

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించొద్దని, జలకళ బోర్లకు ఇచ్చే విద్యుత్ కనెక్షన్ ఖర్చును ప్రభుత్వమే భరించాలని ఎపి రైతు సంఘం కోరింది. ఈ మేరకు గురువారం ట్రాన్స్‌కో ఎఇ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించొద్దంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు రైతులకు, విద్యుత్ ఉద్యోగులకు నష్టదాయకమన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని కోరారు. నగదు బదిలీ పథకాన్ని మోసపూరితంగా పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ పథకానికి దీన్ని అమలు చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, గుర్రం రాంబాబు, గుర్రం పాపారావు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న నాయకులు



ఇళ్ల స్థలం మెరక పనులను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ డిఎన్‌ఆర్

పేదల సొంతింటికల సాకారమే లక్ష్యం : డిఎన్‌ఆర్

ప్రజాశక్తి - మండవల్లి

పేదల సొంతింటి కల సహకారమే సిఎం జగన్ లక్ష్యమని కైకలూరు ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరావు అన్నారు. తక్కెళ్లపాడు లో పేద ప్రజలకు జగనన్న ఇచ్చిన ఇండ్ల స్థలాలలో మెరక పనులకు ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో గుర్తించిన ప్రధానసమస్య ఇళ్ల స్థలాల సమస్య అని, ఈ సమస్య పరిష్కారానికి తొలిప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, రెండో వైస్‌ఎంపిపి సిహెచ్.నాగరాణి, జెడ్‌పిటిసి సభ్యులు ఎం.విజయనిర్మల, వైసిపి మండల అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచి సిహెచ్.సుధారాణి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బేతపూడి రాజు, ఇంగిలంపాకలంక సర్పంచి ఘంటసాల రత్నకుమారి, మండవల్లి పిఎసిఎస్ అధ్యక్షులు బొమ్మన బోయిన గోకర్ణయాదవ్, నాయకులు జల్లి సౌరి పాల్గొన్నారు.

సుధామ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యాన

విజ్ఞాన కార్యక్రమాలు

ప్రజాశక్తి - మండవల్లి

ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సుధామ ఫౌండేషన్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వివిధ సైన్స్, విజ్ఞాన కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు సుధామ ఫౌండేషన్ అధినేత, ప్రొఫెసర్ సుధాబద్ర విజయకుమార్, ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కర్‌రావు తెలిపారు. ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వాలని డిఇఒ రవిసాగర్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. పర్యావరణం, సామాజిక శాస్త్రం, సాంకేతికత, వైద్య, విద్య, మొక్కల పెంపకం, ఓటు హక్కు, రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిఇఒకు వివరించారు. ఇప్పటికే గ్రామ సభల నిర్వహణ, సమాచార హక్కు చట్టం, విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా కూడా మండలంలోని పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రపంచ దినోత్సవాలు, గ్రంథాలయ వారోత్సవాలు, గ్రంథాలయాల ఆవశ్యకత, అభివృద్ధి పై కూడా గత కొన్ని సంవత్సరాల నుండి స్వచ్ఛంద కార్యక్రమాలతో పాటు ర్యాలీలు నిర్వహించి విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించే విధంగా అనేక కార్యక్రమాలను కూడా నిర్వహించామని తెలిపారు. దీనిపై డిఇఒ స్పందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం జాతీయ జాతీయ సైన్స్ దినోత్సవ నిర్వహణకు డిఇఒ అనుమతిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల సభ్యులు అప్పారావు పాల్గొన్నారు.

హెల్మెట్ ప్రాణానికి రక్ష

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఏలూరు నగరంలో వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఏలూరు ట్రాఫిక్ ఎస్ఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఏలూరు ఇన్‌ఛార్జి డిఎస్‌పి జివిఎస్.పైడేశ్వరరావు ఆదేశాల మేరకు ఏలూరు ట్రాఫిక్ సిఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐలు శ్రీనివాసరావు, శ్రీధర్, వెంకటేశ్వరరావు నగరంలోని పలు ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేపట్టారు. వాహన యజమానుల డ్రైవింగ్ లైసెన్సులు, వాహన ధృవీకరణ పత్రాలు పరిశీలించారు. వాహనదారులు తప్పకుండా ప్రయాణాలు చేసే సందర్భంలో హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటారు సైకిల్‌పై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించడం తలపై బరువు పెట్టుకోవడం అనే ఆలోచన విరమించుకోవాలని కోరారు. ప్రమాదం జరిగితే హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షగా నిలుస్తుందని, భరోసా ఇస్తుందని తెలిపారు. యువత మోటారు సైకిళ్లపై అత్యంత వేగంగా వెళుతూ ప్రమాదాలబారిన పడుతున్నారని, యువత భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పిల్లలకు సూచనలు చేయాలని కోరారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలి

ప్రజాశక్తి - ఏలూరు

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెసి పి.అరుణ్‌బాబు అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలు, సూచనలు వివరించారు. ఈ ఎన్నికల నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులు తమకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఏ అంశంలోనైనా అనుమానాలుంటే సంబంధిత ఉన్నతాధికారులతో నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, నరసాపురం, భీమవరం, ఎంపిడిఒ కార్యాలయాల్లో పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. సంబంధిత పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లను ముందస్తుగా పరిశీలించుకోవాలన్నారు. ఎంపిటిసిలకు అవసరమైన గుర్తింపు కార్డులను జారీ చేయాలని చెప్పారు. ఎన్నికల్లో పోటీచేసే ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు సంబంధించి కుల ధృవీకరణ పత్రాలను జాప్యంలేకుండా జారీ చేయాలన్నారు. బ్యాలెట్ బాక్సులు, హెల్ప్ లైన్-కంప్లయింట్ సెల్, శిక్షణా కార్యక్రమం కమ్యూనికేషన్ ప్లాన్, రవాణా సౌకర్యం, ఎన్నికల సంఘానికి ఎప్పటికప్పుడు పాల్సిన నివేదిక సమర్పణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు జెసి దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన పోలీస్ బంధోబస్తు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. రోజువారీ మద్యం విక్రయ వివరాలను అందజేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎన్ఎస్.మూర్తి, ఎస్ఇబి అదనపు ఎస్‌పి ఎన్.సూర్యచంద్రరావు, ఏలూరు ఆర్‌డిఒ కె.పెంచల కిషోర్, జెడ్‌పి సిఇఒ కెవిఎస్‌ఆర్.రవికుమార్, డ్వామా పీడీ డి.రాంబాబు, కలెక్టరేట్ ఎఒ ఎ.రమాదేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్.బాలకృష్ణన్, డిఇఒ ఎన్‌వి.రవిసాగర్, ఎన్ఐసి డిఐఒ జివిఎస్‌ఆర్.శర్మ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు, నాయకులు

సమస్యలు పరిష్కరించాలని

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ముఖహాజరు (ఎపిఎఫ్ఆర్‌సి) విధానం వల్ల కార్మికుల జీతాల్లో కోత విధించే అవకాశం ఉందని, ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందని, దీన్ని రద్దు చేయాలని కోరారు. 2022 జూలై నెలలో మున్సిపల్ కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన జిఒ159ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమలు చేయలేదని, ఏడు నెలలు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్థానికంగా మున్సిపల్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, స్థానిక అధికారులు వాటిని పరిష్కరించాలని కోరారు. కార్మికులు పనిచేయడానికి కావాల్సిన చెత్త డబ్బాలు, తోపుడు బండ్లు, ట్రాక్టర్లు, కంపాక్టర్ వాహనాలు, గ్లౌజులు, మాస్కులు, యూనిఫారం, చెప్పులు, సబ్బులు వగైరా ఏర్పాటు చేయాలని కోరారు.

విలీన పంచాయతీ కార్మికులకు రావాల్సిన 2022 జూన్ నెల జీతం వెంటనే ఇవ్వాలని, స్కూల్ స్వీపర్లకు మూడు నెలల బకాయి జీతాలు ఇవ్వాలని, ఇంజినీరింగ్ వర్కర్స్‌కి రావాల్సిన పదో పిఆర్‌సి ఏరియర్స్ రూ.64 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జాన్‌బాబు, ఏలూరు నగర అధ్యక్షులు లావేటి కృష్ణారావు, కార్యదర్శి కారు దుర్గారావు, నాయకులు తానంకి జార్జి, బంగారు దుర్గారావు, బి.రమేష్, జయకుమార్, నరమామిడి నాగమణి, బంగారు సీత, బి.విమల, బంగారు శ్రీను, పి.సారయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జె.గోపి పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - ఏలూరు

పశ్చిమ గోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు స్వీకరించే ఏలూరు కలెక్టరేట్ పరిధిలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లను ఏలూరు ఆర్‌డిఒ కె.పెంచల కిషోర్ గురువారం పరిశీలించారు. ఏలూరు డిఎస్‌పి పైడేశ్వరరావు, ఇతర పోలీసు అధికారులతో కలిసి పోలీసు బందోబస్తు ఏర్పాట్లను ఆర్‌డిఒ పెంచల కిషోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 18వ తేదీన శివరాత్రి, 19వ తేదీ ఆదివారం సెలవు రోజులు మినహాయించి ఈనెల 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ ఏలూరు కలెక్టరేట్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి, జెసి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజల్ అధికారి నామినేషన్ పత్రాలను స్వీకరిస్తారన్నారు. ఇందుకు అనుగుణంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కలెక్టరేట్ పరిధిలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ పెంచలకిషోర్

ఫ్లయింగ్ స్క్వాడ్ల నియామకం

పశ్చిమ గోదావరి జిల్లా స్థానికసంస్థల ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు ఫ్లయింగ్‌స్క్వాడ్స్‌ను నియమిస్తూ రిటర్నింగ్ అధికారి, జెసి పి.అరుణ్‌బాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేస్తూ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు 48 ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, మరేదైనా వస్తువుల పంపిణీని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు ఫ్లయింగ్‌స్క్వాడ్ల నిఘా ఉంటుందన్నారు. ఈ బృందాలు ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. నరసాపురం సబ్‌కలెక్టర్, ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని ఫ్లయింగ్ స్క్వాడ్ల బృందాలను పర్యవేక్షించి డివిజన్ల వారీగా కన్సాలిడేటెడ్ నివేదికను ప్రతిరోజు మధ్యాహ్నం మూడు గంటల్లోపు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బ్యాంక్ మేనేజర్ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న

రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

బ్యాంక్ మేనేజర్ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న రైతు గంగుల రాటాలు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం తిమ్మాపురంలో ఆత్మహత్య చేసుకున్న గంగుల రాటాలు కుటుంబ సభ్యులను రైతు సంఘం నాయకులు పరామర్శించారు. రాటాలు భార్య గంగుల జ్యోతి, కుమార్తెలు పూర్ణ, నాగ వెంకట దుర్గాభవాని, జగదీశ్వరిని పరామర్శించి ఆత్మహత్యకు దారితీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతు మద్దిపాటి సత్యనారాయణ పంట రుణం కోసం ద్వారకాతిరుమల స్టేట్ బ్యాంకులో ష్యూరిటీ సంతకం చేశారని, పంట రుణం తీసుకున్న రైతు బ్యాంకుకు చెల్లించకపోవడంతో రాటాలు బ్యాంకు ఖాతాను హోల్డ్‌లో పెట్టి బ్యాంక్ మేనేజర్ వేధింపులకు గురిచేసిన కారణంగానే రాటాలు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. కుమార్తె వైద్యం కోసం తన బ్యాంకు ఖాతాలోని నగదు ఇవ్వాలని కోరినా బ్యాంకు మేనేజర్ నగదు ఇవ్వకపోవడం వల్ల మనస్థాపానికి గురై రైతు రాటాలు ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. రాటాలు ఆత్మహత్యను రైతు ఆత్మహత్యగా నమోదు చేసి వారి కుటుంబానికి రూ.50 లక్షలు ప్రభుత్వ పరిహారం అందించాలని కోరారు. కుమార్తెలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. పక్కా గృహం లేని ఆ రైతు కుటుంబానికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. రాటాలు ఆత్మహత్యకు కారణమైన బ్యాంక్ మేనేజర్‌పై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, మండల ఉపాధ్యక్షులు గుర్రం రాంబాబు పాల్గొన్నారు.



రాటాలు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

సచివాలయానికి తాళాలు వేసి ఆందోళన చేస్తున్న గ్రామస్తులు, సర్పంచి

డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్ పోస్టు భర్తీ చేయాలని

సచివాలయానికి తాళం వేసి నిరసన

ప్రజాశక్తి - చింతలపూడి

ఉర్లగూడెం సచివాలయంలోని డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్ పోస్టును తక్షణం భర్తీ చేయాలని కోరుతూ గ్రామ సర్పంచి యువరాజు ఆధ్వర్యంలో ప్రజలు కార్యాలయానికి తాళాలు వేసి ధర్నా చేపట్టారు. ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులను కోరినప్పటికీ, సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆందోళనకు దిగారు. స్వయంగా అధికారి పార్టీకి చెందిన సర్పంచే ఈ ఆందోళనలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఈ పోస్టును భర్తీచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పక్కపంచాయతీకి చెందిన ఉద్యోగిని ఇక్కడ ఇన్‌ఛార్జిగా నియమించడంతో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించలేకపోతున్నారని, దీంతో ప్రజలకు సరిగా సేవలందడం లేదన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఉద్యోగికి వేరే ఉద్యోగం రాకపోవడంతో వెళ్లిపోయారని, అప్పటి నుంచి ఈ పోస్టు భర్తీ కాలేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్ పోస్టును భర్తీ చేయాలని కోరారు.

చేయూత అందేలా చర్యలు తీసుకుంటాం

ఎంపిడిఒ రాణి

ప్రజాశక్తి - ముసునూరు

ముసునూరు గ్రామానికి చెందిన రంగోజు కృష్ణకుమారికి చేయూత పథకం సొమ్ము పడేలా చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ జి.రాణి చెప్పారు. అన్ని అర్హతలు ఉన్నా చేయూత పథకం సొమ్ము అందడంలేదని ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తకు ఎంపిడిఒ స్పందించారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ముసునూరులో నివాసం ఉంటున్న కృష్ణకుమారి 2021లో నూజివీడుకు వెళ్లిందని చెప్పారు. దీంతో ఆన్‌లైన్‌లో ఇకెవైసి చేయించుకోవాలని సూచించామని తెలిపారు. మళ్లీ ఆమె నూజివీడు నుంచి ముసునూరుకు వచ్చిందని, నూజివీడులో నివసించడంలేదని తెలిపిందని చెప్పారు. ఈ క్రమంలో 2021లో అర్హులై ఉండి ఇకెవైసికి రాని వివరాలు స్టెప్ వాలిడేషన్‌లో రైజ్ చేయబడిందని తెలిపారు. సెక్రటరియట్‌లో వెరిఫికేషన్‌కు రాలేదని, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లాగిన్‌లో చూపించిందని తెలిపారు. అనంతరం కొత్త జాబితాలో అర్హుల జాబితాలో నమోదు అయ్యాయని తెలిపారు. కాని అర్హుల, అనర్హుల జాబితాలో కూడా రంగోజు కృష్ణకుమారి పేరు చూపించలేదని చెప్పారు. ఆమెకు వైఎస్ఆర్ చేయూత పథకం సొమ్ము వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ తెలిపారు.

దొంగతనాలను అరికట్టాలి

ప్రజాశక్తి - చింతలపూడి

ఇటీవల కాలంలో ప్రగడవరం గ్రామపంచాయతీ పరిధిలో పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైరు, ఖరీదైన ఆయిల్ దొంగిలిస్తున్నారని, ఈ దొంగతనాలను అరికట్టాలని ఎపి రైతు సంఘం మండల అధ్యక్షులు కనమతరెడ్డి చంద్రశేఖరరెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రగడవరం పంచాయతీ పరిధిలో ఎనిమిది ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి వారం రోజుల పరిధిలో ఈ దొంగతనాలు జరగటం వల్ల విద్యుత్ సరఫరా లేక మొక్కజొన్న, పామాయిల్, మిరప పంటల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యంత్రాంగం వెంటనే తగు చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు జంక్షన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని విద్యుత్ లైన్ల అత్యవసర మరమ్మతుల నిమిత్తం ఈ నెల 17వ తేదీ ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్ కో భీమడోలు ఎడిఇ గోపాలకృష్ణ తెలిపారు. అత్యవసర మరమ్మతుల్లో భాగంగా పాడైపోయిన, నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎనిమిది విద్యుత్ స్తంభాలను మార్చనున్నామన్నారు. కిందకు జారిన విద్యుత్ స్తంభాల మీదుగా వెళ్లే వైర్లను పరిచేయడం, నూతన వైర్లు వేయటం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయ ప్రభావం భీమడోలు జంక్షన్‌తో పాటు పొలసానిపల్లి, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం.వరకు ఉంటుందని ఎడిఇ తెలిపారు.

'టిడిపి బలోపేతానికి సమిష్టి కృషి చేయాలి'

ప్రజాశక్తి - కుక్కునూరు

మండలంలో బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలని, సంస్థాగతంగా బలపడే విధంగా ప్రజలతో మమేకమై ఉండాలని టిడిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు చెప్పారు. మండల కేంద్రంలోని పార్టీ మండల అధ్యక్షుడు ముల్లిశెట్టి నాగేశ్వరరావు ఇంటి వద్ద టిడిపి పోలవరం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గన్నిన సురేంద్రనాధ్‌చౌదరి ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షులు ముల్లిశెట్టి నాగేశ్వరరావు చేతుల మీదుగా మండలంలోని పదిహేను పంచాయతీల పార్టీ కమిటీల అధ్యక్షులకు కుర్చీలను గురువారం అందించారు.

పెద్దింట్లమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - కైకలూరు

ఈ నెల 21వ తేదీ నుంచి జరుగుతున్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర ఉత్సవాల ఏర్పాట్లపై సమన్వయ కమిటీ మరోసారి సమావేశమై చర్చించారు. మండలంలోని కొల్లేటికోటలో శ్రీ పెద్దింటి అమ్మవారి వార్షిక జాతర ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను కైకలూరు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు నివాస గృహం వద్ద గురువారం ఆవిష్కరించారు. ఆలయ ప్రాంగణం వద్ద ఆర్‌డిఒ పెంచల కిశోర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 21వ తేదీ నుంచి మార్చి ఏడో తేదీ వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఫారెస్ట్, ఆర్‌అండ్‌బి, పంచాయతీ, మెడికల్, విద్యుత్ పలు శాఖల వారు పాల్గొన్నారు.

నేటి నుంచి బలివే ఉత్సవాలు


దర్శనానికి ఏర్పాటు చేసిన క్యూలైన్

అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి

ఘనంగా నిర్వహించేలా చర్యలు

ప్రజాశక్తి - ముసునూరు

మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం అన్ని శాఖాధికారుల సమన్వయ కృషితో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తల్లాప్రగడ విశ్వేశరరావు, సర్పంచి రావుప్రవీణ్‌సుధాకర్, కమీటి అధ్యక్షు లు నాగుల నాగేశ్వరరావు తెలిపారు. నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ట్రెయినీ అసిస్టెంట్ కలెక్టర్ ఆపూర్వభరత్ పర్యవేక్షణలో ఏర్పాట్లు శరవేగంగా పూర్తి చేశామన్నారు. యాత్రికుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అధికారుల, నేతల సమన్వయంతో, స్వచ్ఛంద సంస్థల సేవా సహకారాలతో ఉత్సవ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నోడల్ అధికారి (తహశీల్దార్) దాసరి సుధ, ఎంపిడిఒ జి.రాణి తెలి పారు. ఈ ఉత్సవాలకు హాజరయ్యే లక్షలాది యాత్రికులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా జల్లు స్నానాలు, మహిళ భక్తుల కు ప్రత్యేక వస్త్ర మార్పిడి గదులు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద దైవ దర్శనానికి క్యూలైన్లు, ఉత్సవ ప్రాంగణంలో ప్ర సాద కౌంటర్లు, మంచినీ రు అందించే ప్రదేశంలో మహిళ సిబ్బందితో రద్దీని నివారిం చేలా ఏర్పాట్లు చేసిన్నట్లు తెలిపారు. భక్తులకు అత్యవసర చికిత్స ఆందిం చేందుకు వైద్య సిబ్బంది కూడా మూడు రోజుల పాటు 24 గంట లు మూడు షిఫ్ట్‌లగా అందుబాటులో ఉంటారన్నా రు. డిఎస్ పి అశోక్‌కుమార్‌గౌడ్, సిఐ ఆర్.అంకబాబు ఆధ్వర్యంలో కట్టుదిట్ట మైనభద్రత చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ ఎం.కుటుంబరావు తెలిపారు.

బలివే దేవస్థాన ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారం


ప్రమాణస్వీకారం చేస్తున్న సభ్యులు

బలివే దేవ స్థాన ట్రస్టు బోర్డు సభ్యులు ఎనిమిది మంది గురువారం ప్రమాణస్వీకారం చేశారు. మండలంలోని బలివే శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, గ్రామ సర్పంచి రావు ప్రవీణ్ సుధాకర్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఛైర్మన్‌గా నాగుల నాగేశ్వరరావు, సభ్యులుగా నరదల లక్ష్మణరావు, చిల్లిముంత నిర్మల, జంపిన రాహేలు, మూతినేని రాంబాబు, కాండూరి పద్మలత, చిలకలపూడి జితేంద్ర, ఎక్స్ ఆఫిషియో సభ్యునిగా అర్చకులు తోలేటి అరుణభాస్కరరావులు ప్రమాణం చేశారు.

ఉమారామలింగేశ్వర ఆలయంలో 18 నుంచి ఉత్సవాలు

చాట్రాయి :మహాశివరాత్రిని పురస్కరించుకుని మండల కేంద్రమైన చాట్రాయిలో ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 18వ తేదీ నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా శివరాత్రి పండుగ రోజున చాట్రాయి మండలంలోని భక్తులే కాకుండా సమీపంలో ఉన్న ఇతర మండలాల ప్రజలు శివాలయానికి వచ్చి స్నానాలు ఆచరించి తమ మొక్కులను తీర్చుకోవడం ఆనవాయితీ అని ఆలయ పురోహితులు సుధాకర్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రహదారి అంతా శుభ్రపరిచామని, భక్తులు స్నానాలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని దేవస్థానం ఛైర్మన్ గోళ్ల సురేష్‌బాబు తెలిపారు.

పని దినాలు 200 రోజులకు పెంచాలి

ప్రజాశక్తి - చాట్రాయి

వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ స్థానిక సాయిబాబా కమ్యూనిటీ హాలులో గురువారం నిర్వహించారు. ఈ మహాసభకు గొల్లమండల శ్రీదేవి అధ్యక్షత వహించగా కార్యదర్శి మేడేపల్లి హెూలీ మేరీ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు 200 రోజులకు పని దినాలు పెంచాలన్నారు. వేసవికాలంలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని, ప్రథమ చికిత్స కిట్ ఇవ్వాలని, గ్రూపు మేట్లకు అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన వ్యవసాయ కార్మిక సంఘం కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా గొల్లమండల శ్రీదేవి, కార్యదర్శిగా మేడేపల్లి హెూలీ మేరీ, సభ్యులుగా కంభంపాటి జాన్సీరాణి, తుమ్మల పుష్ప, శారమ్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిల్లి మురళి, సిఐటియు చాట్రాయి మండల కార్యదర్శి కొలికి పోగు భాస్కరరావు, 25 మంది కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నేత్రాల విషయంలో జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - గణపవరం

ప్రతిఒక్కరూ కంటి చూపు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని గణపవరం సిహెచ్ఒ జె.విల్సన్‌బాబు అన్నారు. గణపవరం పిహెచ్‌సి పరిధిలోని డి.కుమదవల్లి జిల్లా పరిషత్ హైస్కూలులో గురువారం నిర్వహించిన కంటివెలుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఎక్కువగా టివిలు, సెల్‌ఫోన్లు చూడడం వల్ల కంటి సమస్యలు వస్తాయన్నారు. స్కూలులో ఉన్న 244 మంది విద్యార్థులకు నేత్ర వైద్యులు ఐ.శ్రీనివాస్ కంటి పరీక్షలు చేయగా 16 మందికి కంటి సమస్య ఉన్నట్లు చెప్పారు. కళ్లజోళ్లు పడే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి సుబ్బలక్ష్మి, హెచ్ఎల్‌హెచ్‌పి పి.ప్రదీప్, ఎఎన్ఎం బివి.పరమేశ్వరి, హెల్త్ అసిస్టెంట్లు జి.శ్రీనివాస్, స్కూల్ హెచ్ఎం హరిహరనాద్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

ప్రజాశక్తి - దెందులూరు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటమే శరణ్యమని ఎపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ జబీర్, కె.సోమశేఖర్ అన్నారు. కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు వి.గోపాలకృష్ణ అధ్యక్షతన గురువారం ఏలూరు నరసింహరావుపేటలోని కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉండి పోరాడాలని, అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అందుకోసం ఉమ్మడి కార్యాచరణ రూపొందించి పోరాడాలన్నారు. అనంతరం ఎపిడబ్ల్యూజెఎఫ్ దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల నూతన కమిటీల ఎన్నికలు నిర్వహించారు. దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులుగా ఏలూరు జిల్లా మెట్రో టివి ఛానల్ స్టాఫ్ రిపోర్టర్ ఎస్.రుషీరావు, ఉపాధ్యక్షుడిగా దెందులూరు ప్రజాశక్తి రిపోర్టర్ టి.సుమన్‌బాబు, కార్యదర్శిగా నిఘా పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తోటవెంకట్రావు, సహాయ కార్యదర్శిగా పెన్ పవర్ రిపోర్టర్ జరపాల సీతారాముడు మరో సహాయ కార్యదర్శిగా పెదపాడు మండల ఉదయం ధ్వని రిపోర్టర్ సోమేశ్వరరావు, కోశాధికారిగా మెట్రో టివి ఏలూరు రిపోర్టర్ దర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జిల్లాన్యూస్ రిపోర్టర్ బేతవోలు విజయ్‌కుమార్, కమిటీ మెంబర్‌గా జి.మహేష్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా గోపాలకృష్ణ ఎన్నికయ్యారు.

సైన్స్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయనశాస్త్రం, ఐక్యుఎసి సంయుక్త ఆధ్వర్యంలో సైన్స్ విజ్ఞానంపై నారాయణపురం వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు లక్ష్యంగా ల్యాబ్ 2 స్కూల్ ప్రోగ్రాం ప్రారంభించినట్లు తెలిపారు. ప్రయోగాల రూపకల్పనలో విద్యార్థుల్లో భాగస్వామ్యం ద్వారానే భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ప్రధానోపాధ్యాయులు షేక్ మీరాసాహెబ్ మాట్లాడుతూ ప్రయోగ ప్రదర్శన విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచిని కల్పిస్తుందన్నారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జి.రాజేశ్వరి

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరులోని ప్రేమాలయం వృద్ధాశ్రమాన్ని ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రేమాలయంలో ఉన్న వృద్ధులకు అందిస్తున్న వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్య విషయాలు, వారి కుటుం బ సభ్యుల వివరాలు, అలాగే భోజన వసతులు పలు విషయాలపై ఆరా తీశారు. వారికి ఏ విధమైన న్యాయ సహాయం అవసరమైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను నేరుగా గాని యాజమాన్యం ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

బాధిత కుటుంబానికి సాయం

ముసునూరు :మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన సోదరులు పిల్లి వెంకటేశ్వరరావు, పిల్లి నాగేశ్వరరావులను టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు, గుడిపాడు గ్రామ పార్టీ నాయకులు మందలపు ధర్మరాజు గురువారం పరామర్శించారు. పిల్లి వెంకటేశ్వరరావు, పిల్లి నాగేశ్వరరావులకు చెందిన రెండు పూరిళ్లు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. వారి తండ్రి ఆ మంటల్లో చిక్కుకుని సజీవ దహనమ య్యాడు. విషయం తెలుసుకున్న టిడిపి నేతలు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయంతో పాటు పక్కా ఇళ్లు ఇవ్వాలని కోరారు.

ఫోక్సో కేసులో నిందితుడికి జైలు, జరిమానా

ఏలూరు :ఫోక్సో కేసులో నిందితుడికి ఫోక్సో కోర్టు జడ్జి పి.ఉమా సునంద 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.ఐదు వేల జరిమానా విధించారు. మరియు బాధితురాలికి నష్టపరిహారంగా రూ.లక్ష మంజూరు చేశారు. 2021 ఆగస్టు తొమ్మిదో తేదీన ఏలూరుకు చెందిన నాగిశెట్టి విజయ్ కుమార్‌పై ఫోక్సో కేసు నమోదైంది. దిశ డిఎస్‌పి కెవి.సత్యనారాయణ దర్యాప్తు చేపట్టి 24 గంటల్లో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. రెండు నెలల్లో కేసు దర్యాప్తు పూర్తి చేసి సాక్ష్యాలు సేకరించి, చార్జిషీట్ ఫైల్ చేసి, విచారణ అనంతరం నిందితుడికి గురువారం జైలు శిక్ష విధించారు.

కైకలూరులో ఇదేం ఖర్మ..

ప్రజాశక్తి - కైకలూరు

మండల కేంద్రమైన కైకలూరు గురువారం టిడిపి మండల అధ్యక్షులు త్రినాధరాజు, పార్టీ పట్టణ అధ్యక్షులు మహ్మద్‌జానీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

IN THE COURT OF THE SPECIAL MAGISTRATE : TANUKU

C.C. 569 / 2019

Between:-

Pettitionor / Complainant : వన్నెంరెడ్డి పూర్ణ చంద్రశేఖర అర్జున్

మరియు

Respondants / Accused : కలిశెట్టి శివకుమార్

నిందితుడు హాజరు నిమిత్తం సెక్షన్ 82 : సి.ఆర్.పి.సి. ప్రకారం వేయించిన ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు గ్రంధములో ముద్దాయి కలిశెట్టి శివకుమార్, తండ్రి ; సత్యనారాయణ లోగడ తణుకు యస్.బి.ఐ. ఉద్యోగి, ప్రస్తుత నివాసం కేరాఫ్ కలిశెట్టి సుబ్బలక్ష్మి, ఫ్లాట్ నెం.203, ఎస్.ఎస్. ప్లాజా, థర్డ్ ఫ్లోర్, పాలంగి, ఉంద్రాజవరం, పూర్వం పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా, వారికి ఎన్.బి. డబ్ల్యూ వారంటు జారీ కాబడి పై నెంబరు కేసులో ఎన్.ఐ.యాక్టు సెక్షన్ 138 క్రింద కేసు నెం.569/2019 కేసులో నేరానికి పాల్పడినట్లు (లేదా నేరానికి పాల్పడినట్లు అనుమానించ బడినారని) శ్రీ కోర్టు వారి ఎదుట ఫిర్యాదు చేయబడినది. మీపై అరెస్టు వారంటు జారీ చేయుటకు దారి తీసినది. సదరు వారంటు అమలు జరుపుటకు మీరు పరారీలో ఉన్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై **ది.03-03-2023 సం.రం తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-00 లకు** స్వయంగా గాని, ప్లీడరు ద్వారాగా గాని హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

ఇట్లు
K.S.Venkateswarlu, Advocate
For Pettitionors / Complainant
Tanuku, Cell : 9133 39 19 21

Tanuku
Date : 13-02-2023

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P.No. 33/2022

Between:

M/r. R.R. ఎంటర్ ప్రైజెస్, Rep. by its Propritor Sri Yalla Bandi శ్రీరాములు, ఏలూరు వగైరా ...పిటీషనర్లు

V/s

శ్రీ మారిశెట్టి జయరామ్ వగైరా ...రెస్పాండెంట్లు

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పిటీషనర్లు దాఖలు చేయు పేపరు పబ్లికేషన్

పై నెంబరు ఐ.పి.33/2022లో 1వ రెస్పాండెంటు అయిన తాళ్ళ ముదునూరుపాడు గ్రామ కాపురస్తులు మారిశెట్టి శ్రీవేణు గోపాల వెంకట కృష్ణమూర్తి గారి కుమారుడు మారిశెట్టి జయరామ్ మరియు గణపవరం గ్రామ కాపురస్తులు 5వ రెస్పాండెంటు అయిన గుడాల సత్యనారాయణ గారి కుమారుడు గుడాల మోహనమురళీ కృష్ణ అను వార్లు శ్రీ కోర్టు వారు పై ఐ.పి.లో పంపిన నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచూ, కోర్టు అమీనా గార్కి దొరకకుండా తిరుగుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను ది.20-02-2023వ తేదీకు వాయిదా వేసియున్నారు. కావున 1వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మారిశెట్టి జయరామ్ మరియు గుడాల మోహన మురళీ కృష్ణ అను వార్లు సదరు వాయిదా **ది.20-02-2023 సం॥రం తేదీ రోజు ఉదయం గం॥10:30 ని॥ల లగాయతు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియచేసుకొనగలరు.** లేని ఎడల మీ పరోక్షమున పై ఐ.పి. తీర్మానించబడును.

గాజుల గోపీకృష్ణ,
యర్రంశెట్టి లక్ష్మి ప్రసన్న రాణి,
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 1144/2022

in I.P.No. 33/2022

Between:

M/r. R.R. ఎంటర్ ప్రైజెస్, Rep. by its Propritor Sri Yalla Bandi శ్రీరాములు, ఏలూరు వగైరా ...పిటీషనర్లు

V/s

శ్రీ మారిశెట్టి జయరామ్ వగైరా ...రెస్పాండెంట్లు

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పిటీషనర్లు దాఖలు చేయు పేపరు పబ్లికేషన్

పై నెంబరు ఐ.పి.33/2022లో 1వ రెస్పాండెంటు అయిన తాళ్ళ ముదునూరుపాడు గ్రామ కాపురస్తులు మారిశెట్టి శ్రీవేణు గోపాల వెంకట కృష్ణమూర్తి గారి కుమారుడు మారిశెట్టి జయరామ్ మరియు గణపవరం గ్రామ కాపురస్తులు 5వ రెస్పాండెంటు అయిన గుడాల సత్యనారాయణ గారి కుమారుడు గుడాల మోహనమురళీ కృష్ణ అను వార్లు శ్రీ కోర్టు వారు పై ఐ.పి.లో పంపిన నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచూ, కోర్టు అమీనా గార్కి దొరకకుండా తిరుగుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను ది.20-02-2023వ తేదీకు వాయిదా వేసియున్నారు. కావున 1వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మారిశెట్టి జయరామ్ మరియు గుడాల మోహన మురళీ కృష్ణ అను వార్లు సదరు వాయిదా **ది.20-02-2023 సం॥రం తేదీ రోజు ఉదయం గం॥10:30 ని॥ల లగాయతు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియచేసుకొనగలరు.** లేని ఎడల మీ పరోక్షమున పై ఐ.పి. తీర్మానించబడును.

గాజుల గోపీకృష్ణ,
యర్రంశెట్టి లక్ష్మి ప్రసన్న రాణి,
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.

మహారాజశ్రీ తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 407/2021
మరియు ఐ.ఎ.నెం.411/2021
ఇన్ ఓ.ఎస్.నెం. 407/2021

బిట్వీన్:

కోలా సూర్య చంద్రరావు, తండ్రి: నాగేశ్వరరావు, పురుషుడు, వయస్సు 50 సం॥లు, వ్యవసాయం, నడుపల్లి గ్రామం, పెరవలి మండలం, తూ॥గో॥జిల్లా. ...వాది

మరియు

కూను మణి, తండ్రి: సుబ్బారావు, వయస్సు 52 సం॥లు, పురుషుడు, వ్యాపారం, పైడిపర్రు గ్రామం, తణుకు మండలం, ప॥గో॥జిల్లా. ...ప్రతివాది

వాది తరపున దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు గ్రంథంలో ప్రతివాది అయిన మీకు సమన్లు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారా పలుమార్లు పంపించినను, అవి మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, మీరు పై కోర్టు వారి ఎదుట **ది.07-03-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవలెను.** లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ఈ పేపరు ప్రకటన దావాలోనూ, మరియు జప్తు పిటీషనులోనూ మీకు తెలియజేయడమైనది.

ఐవటూరి కిషోర్
తణుకు, వాది తరపు అడ్వకేట్, తణుకు.
14-02-23. సెల్: 98485 44550

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No. 1127/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది:28-02-2023 తేదీకి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అద్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అద్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అద్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No. 1125/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది:28-02-2023 తేదీకి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అద్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అద్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అద్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No.1128/2022 in I.A.No. 1127/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది: 28-02-2023 తేదికి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అద్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంథమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అద్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అద్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No.1126/2022 in I.A.No. 1125/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది:28-02-2023 తేదీకి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు **ది. 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అద్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును 19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అద్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అద్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No.1130/2022 in I.A.No. 1129/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది:28-02-2023 తేదికి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అద్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అద్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అద్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No. 1129/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియస్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మోగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది: 28-02-2023 తేదికి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అద్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంథమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అద్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అద్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102